క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో పెద్దమ్మకు పూజలు


ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

దొర్నిపాడు: మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నె గ్రామంలో వెలసిన మూలపెద్దమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. వేకువజాము నుంచే మహిళలు పుణ్య స్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు మహిళలు గాజులు, నిమ్మకాయలు, చీరలు, పిండివంటలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

బెల్లం ఊట ధ్వంసం

చాగలమర్రి: చెంచుగూడెం సమీపంలోని అటవీ ప్రాంతంలో రెండు డ్రమ్ముల బెల్లం ఊట, నాటుసారా ధ్వంసం చేశామని డి.వనిపెంట సెక్షన్ అధికారి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం రేంజి నాగార్జునసాగర్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ పరిధిలో ఉన్నందున వన్యప్రాణుల సంరక్షణకు ప్రభుత్వ ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఎవరైన నిప్పు పెట్టిన, వన్య ప్రాణులను వేటాడిన, వృక్షాలను నరికినా కఠిన చర్యలు తప్పవన్నారు. బీట్ అధికారి సుభాష్, ప్రొటెక్షన్ వాచర్లు, హనుమంతు, రాముడు, నరసింహ ఉన్నారు.

వైఎస్సార్‌సీపీకే సంపూర్ణ మద్దతు

నంద్యాల(అర్బన్): నెల్లూరు సభలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లను కొనసాగిస్తామన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ముస్లిం హక్కుల పోరాట సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూనుస్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ముస్లింల హక్కులను కాలరాసే నల్ల చట్టాలను రాష్ట్రంలోకి రానివ్వమని చెప్పిన జగన్‌కు ముస్లింలంతా సంఘీభావం తెలుపాలని కోరారు. ముస్లింలతో పాటు ఎస్సీలు, ఎస్టీలు వైఎస్సార్‌సీపీ వెంటే నడుస్తున్నారని ఈ నెల 13వ తేదీన జరిగే సాధారణ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు.

ఉచిత లలిత కళల, క్రీడల శిబిరం ప్రారంభం


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ మధుసూదన్

నంద్యాల(వ్యవసాయం): కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఉచిత లలితకళల, క్రీడల వేసవి శిక్షణ శిబిరాన్ని స్థానిక కేఎస్ఎం పురపాలక పాఠశాల ఆవరణలో ఆదివారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సంస్థ అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కోచ్‌లు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 28 నుంచి మే 25వ తేదీ వరకు 'కళాసాధన- 2024' వేసవి శిబిరం నిర్వహిస్తున్నామని బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొత్తం 25 మంది కోచ్‌లతో వివిధ అంశాల్లో శిక్షణ ఇపిస్తున్నామని చెప్పారు. ఈనెల 25వ తేదీన మున్సిపల్ టౌన్‌హాల్‌లో జరిగే ముగింపు ఉత్సవం నిర్వహిస్తామన్నారు. యువజన విభాగం అధ్యక్షుడు,శిక్షణ శిబిరం సమన్వయ కర్త రంగనాథ్, కోచ్‌లు కళ్యాణి, లలితా సరస్వతి, సుహాసిని, రజాక్, వెంకటేష్ బాబు, శివకుమార్, సుదర్శనం, బాలకృష్ణ, నాగేంద్ర, రామసుబ్బయ్య, పుల్లయ్య, రాజేంద్ర, రత్నాకర్, గణేష్, సతీష్, మధు, సీతారాం, రాజా, ఆది, రాజ్ కుమార్, తరుణ్, సత్యనారాయణ, మజీద్, ప్రియచందన పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు


ముత్యాలపాడులో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

చాగలమర్రి: ఎన్నికలు ప్రశాంతంగా వాతవరణంలో నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని, అలా కాకుండా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ హనుమంతు నాయక్, ఎస్ఐ రమణయ్య హెచ్చరించారు. ఆదివారం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో సుమారు బీఎస్ఎఫ్‌కు బలగాలతో కవాతు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

బావను హత మార్చిన బావమరిది


మృతి చెందిన కిరణ్

రుద్రవరం: స్థానిక ఎస్సీ కాలనీలో బావను రోకలి బండతో మోది హతమార్చిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. కాలనీకి చెందిన కిరణ్ (32)అతని భార్య ప్రణతి మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. దీంతో శనివారం రాత్రి వారి మధ్య వాగ్వావాదం నెలకొంది. తరచూ గొడవ జరుగు తుండటంతో ఆమె డబ్ల్యూ కొత్తపల్లెలో ఉన్న తన అన్న శీనుకు సమాచారం ఇచ్చింది. ఆయన గ్రామానికి వచ్చి తన చెల్లెలి వేధిస్తావా అంటూ బావపై రోకలి బండతో మోదాడు. తలకు తీవ్ర గాయం కాగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేయించి ఇంటికి తీసుకెళ్లగానే కిరణ్ మృతి చెందాడు. మృతుడి తల్లి భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

మేలు జరిగి ఉంటేనే ఓటు వేయండి

- టీడీపీ నాయకుల మాయ మాటలు నమ్మొద్దు
- సంక్షేమాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం
- రోడ్ షోలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

రుద్రవరం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల ద్వారా మేలు జరిగి ఉంటేనే ఈ ఎన్నికల్లో తమకు ఓటు వేయాలని ధైర్యంగా అడిగిన నాయకుడు జగనన్న మాత్రమేనని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రా రెడ్డి అన్నారు. మండలంలోని ముత్తలూరు,నర్సాపురం,హరినగరం, ము కుందాపురం, చిత్రేనిపల్లె, ఆలమూరు గ్రామాల్లో ఆదివారం రోడ్ షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆయన పర్యటనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అలాగే వైఎస్సార్ జెండాలతో మోటర్ సైకిళ్ల ర్యాలీ, ట్రాక్టర్లు,ఆటోలకు జెండాలతో ఊరేగింపులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్హత ప్రామాణికంగా అర్హులైన వారందరి ఖాతాలో సంక్షేమ పథకాల సొమ్ము జమ చేశామని చెప్పారు. నియోజకవర్గంలో తన హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఇంతకు ముందు ఎన్నడైనా ఇన్ని జరిగాయా అని స్థానికులను ప్రశ్నించారు. గ్రామ ముంగిటకే పాలన అందేందుకు సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చిన జగనన్న వాటికి అనుబంధంగా ఆర్బీకేలు, బల్క్ మిల్క్ కేంద్రాలు, వైఎస్సార్ ఆరోగ్యం కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆసుపత్రుల్లో ఆధునిక సౌకర్యాలతో పాటు అన్ని రకాల మందులు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టడంతో ప్రజలు పట్టణాలకు వెళ్లే అవకాశం తగ్గిందన్నారు. ముఖ్యంగా రైతులకు ఆర్బీకేలతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని చెప్పారు. భూసార పరీక్షల నుంచి, దిగుబడి విక్రయించుకోవడంలో వాటి పాత్ర ఎనలేనిదన్నారు. ఇంత అభివృద్ధి చేసిన వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ నాయకుల మాయ మాటలకు మోసపోవద్దని సూచించారు. సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. పుల్లాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపీ పోచా బంధువు రామేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.


నర్సాపురంలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న గంగుల బిజేంద్రారెడ్డి


చిత్రేనిపల్లె రోడ్ షోలో పాల్గొన్న ప్రజలు


ఆలమూరులో గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

హోం ఓటింగ్ ప్రారంభం


భాగ్యనగరంలో హోం ఓటింగ్‌లో పాల్గొన్న ఎన్నికల అధికారులు


చాగలమర్రిలో ఓటును బ్యాలెట్ పెట్టెలో వేస్తున్న దివ్యాంగురాలు


ఉయ్యాలవాడలో వృద్ధురాలు హుసేనమ్మతో ఓటు వేయించేందుకు సిద్ధం చేస్తున్న ఉద్యోగులు


మందలూరులో బ్యాలెట్ బాక్స్ తీసుకెళ్తున్న ఎన్నికల సిబ్బంది

ఉయ్యాలవాడ : కేంద్ర ఎన్నికల సంఘం తొలిసారి 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న, పోలింగ్ కేంద్రాలకు రాలేని వారి కోసం ఇంటి వద్దనే ఓటు వేసేందుకు అవకాశం కల్పించింది. ఆదివారం ఇంటి వద్దనే రహస్య బ్యాలెట్ ఓటింగ్‌ను ఆయా పార్టీల ఏజెంట్ల సమక్షంలో అధికారులు ప్రారంభించారు. మండలంలో 36 మంది ఓటు హక్కును గృహాల వద్ద వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టినట్లు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వెంకటరమణ తెలిపారు. ఈ ప్రక్రియ రెండు రోజులు కొనసాగుతుందన్నారు. మొదటి రోజు ఉయ్యాలవాడ, ఆర్.పాంపల్లె, నర్సిపల్లె, హరివరం,అల్లూరు, ఎస్.కొత్తపల్లె గ్రామాల్లో పోలింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. మొత్తం 21 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిగిలినవి సోమవారం పూర్తి చేస్తామని చెప్పారు.

దొర్నిపాడు: హోం ఓటింగ్ విధానం మండలంలో ఆదివారం ప్రశాంతంగా జరిగింది. భాగ్యనగరంలో ఒకరు, కొండాపురంలో 8మంది దరఖాస్తు చేసుకోగా 9మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అలాగే అర్జునాపురంలో నలుగురు ఉండగా అందరూ ఓటు వేశారు. దొర్నిపాడులో ఇద్దరికి గాను ఒకరు ఓటు హక్కును వినియోంచుకున్నారు. అమ్మిరెడ్డినగరంలో ఒకరు వినియోగించుకో లేదని సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీనివాసులు తెలిపారు. మొత్తం 17 ఓట్లకుగాను 15 మంది ఓటర్లు తమ ఓటు వేశారని చెప్పారు. వీరి వెంట మైక్రో అబ్జర్వర్ నరేంద్ర, బీఎల్ఓలు రాధమ్మ, ప్రవీణ్ ఉన్నారు.

శిరివెళ్ల: మండలంలో ఆదివారం హోం ఓటింగ్ కార్యక్రమం జరిగింది. మండలంలో మొత్తం 84 మందికి ఓటు హక్కును కల్పించారు. మొదటి రోజున 49 మందికి గాను 48 మంది ఓటు వేశారు. పీఓతో పాటు వైఎస్సార్‌సీపీ, టీడీపీ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటరు అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులకు తమ ఓటును వేశారు. గోవిందపల్లెలో 24 మందికి 24 మంది, కోటపాడులో,గుంప్రమాన్‌దిన్నెలో ముగ్గురు, కామినేనిపల్లెలో ఒకరు ఓటును వేశారు. చెన్నూరులో ఆరుగురికి గాను ఐదుగురు, ఇసుకపల్లెలో 3, మోత్కలపల్లెలో 2 ఓట్లు పడ్డాయి. రాజనగరంలో ఒకటి, జీనేపల్లెలో 6 ఓట్లు పోలయ్యాయి. మిగిలిన గ్రామాలలో సోమవారం పోలింగ్ ఉంటుందని అధికారులు తెలిపారు.

చాగలమర్రి: హోం ఓటింగ్‌కు మండలంలో 42 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 41 మందికి అధికారులు ఓటు హక్కును కల్పించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలానికి ప్రత్యేకంగా ఐదుగురు సభ్యులతో కూడిన టీంను ఏర్పాటు చేసింది. ప్రక్రియ పూర్తి చేయటానికి రెండు రోజుల గడువు కేటాయించింది. మొదటి రోజు ఆదివారం 24 ఓట్ల పోలింగ్ పూర్తయినట్లు ఆర్ఓ న్యామతుల్లా తెలిపారు. చాగలమర్రిలో-10, చిన్నవంగలిలో, పెద్దవంగలిలో-2, చింతలచెరువలో-3, గొడిగనూరులో-6, నగళ్ళపాడులో-1 పోలయ్యాయి.

రుద్రవరం:మండలంలోని మందలూరు,ఎల్లావత్తుల,బీరవోలు,ఆలమూరు,పెద్దకంబలూరు గ్రామాల్లో ఆదివారం ఎన్నికల అధికారులు హోం ఓటింగ్ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 22 మంది ఇళ్ల వద్దకు వెళ్లి ఓటు వేయించారు.

ఆళ్లగడ్డ: నియోజకవర్గం వ్యాప్తంగా హోం ఓటింగ్ ప్రశాంతంగా జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మల్లికార్జున రెడ్డి ఆదివారం తెలిపారు. నియోజకవర్గంలో 314 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోగా 134 మంది ఓటు వేశారని చెప్పారు.


రాయపాడులో ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

గోస్పాడు: సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు న్యాయం చేసిన వారికి పట్టం కట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కోటేష్ అన్నారు. మండలంలోని రాయపాడు, తేల్లపురి, దీబగుంట్ల, కానాలపల్లె, నాగులవరం, నెహ్రూ నగరం గ్రామాల్లోని ఎస్సీ కాలనీలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏపీ ఎమ్మార్పీఎస్ బృందంతో పాటు డీహెచ్ఆర్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ సుధాకర్, రాధమ్మ, మణి, రాణి, సులోచన పాల్గొన్నారు.


వెంకటేశ్వరాపురంలో పర్యటిస్తున్న శిల్పా రమాదేవి

బొమ్మలసత్రం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలే రెండవ సారి అయన్ను గెలిపిస్తాయని శిల్పా రమాదేవి అన్నారు. పట్టణ శివారులోని వెంకటేశ్వరాపురంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా శిల్పా రవిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. వెంకటేశ్వరరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మనోహర్, తిక్కారెడ్డి, మురళీధరరెడ్డి, సురేంద్రారెడ్డి, కాశిరెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌పీపీ సానుభూతిపరుడిపై దాడి

ఉయ్యాలవాడ: మండలంలోని ఇంజేడు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుడైన చిన్న సుబ్బరాయుడిపై అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు హరిప్రసాద్‌రెడ్డి దాడి చేసిన ఘనటపై ఆదివారం చోటు చేసుకోగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపిన వివరాల మేరకు..శనివారం ఇంజేడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు సిద్ధార్థరెడ్డి ఇంటింటా ప్రచారంలో చిన్నసుబ్బరాయుడు పాల్గొన్నాడు. ఈవిషయం తెలుసుకున్న స్థానిక టీడీపీ నాయకులు హరిప్రసాద్‌రెడ్డి చిన్న సుబ్బరాయుడిని ఇంటికి పిలిపించుకొని రెండు రోజుల క్రితం మాతో తిరిగి ఇప్పుడు వైఎస్సార్‌సీపీ తిరుగుతావా అంటూ దాడికి పాల్పడ్డాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

జగన్ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు పెద్దపీట


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పారవి, పక్కన ఎంపీ పోచా,


సమావేశానికి హాజరైన ఆర్యవైశ్యులు

బొమ్మలసత్రం: ఇంతకుముందెన్నడూ లేనంతగా ఆర్యవైశ్యులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక సౌజన్య ఫంక్షన్‌హాల్‌లో 1500 మంది ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే శిల్పారవి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ పరిధిలో చేపట్టిన అభివృద్ధిని, పట్టణంతో పాటు నంద్యాల నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరించారు. ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ వైఎస్ జగన్ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు కల్పించారన్నారు. భవిష్యత్తులో మరింత సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి శిల్పా మాట్లాడుతూ 2004కు ముందు ఆర్యవైశ్యుల స్థలాలను కొందరు కబ్జా చేసి ఇబ్బందులకు గురిచేశారని గుర్తు చేశారు. మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు నెరవాటి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, భవనాసి వాసు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర నెరవాటి శిరీష, నెరవాటి రవి, అడ్డగాళ్ల మల్లికార్జున, కూరాకుల సుదర్శన్, తిరువీధి సురేష్, బైసాని రమేష్, సుమశ్రీ రవి, సముద్రాల కుమార్, సత్యనారాయణస్వామి దేవస్థాన చైర్మన్ యాడికి శ్రీదేవి, ఆర్యవైశ్య మహిళా మండలి చైర్‌పర్సన్ ఇందుమతి, వైస్ చైర్మన్ శోభారాణి, నూనెపల్లి మహిళా మండలి సంఘం అధ్యక్షురాలు రాజేశ్వరి, అయ్యప్ప శెట్టి సుబ్రహ్మణ్యం, హరి, కౌన్సిలర్లు సరస్వతి, నారాయణమ్మ, పరచూరి శ్రీరాములు, సుబ్బరామయ్య, చిత్తలూరి రామచంద్రయ్య పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక


భూమా కిశోర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన డి.వనిపెంట టీడీపీ శ్రేణులు,


ఎమ్మెల్యే శిల్పా రవి సమక్షంలో పార్టీలో చేరిన 10వ వార్డు టీడీపీ నాయకులు

చాగలమర్రి: మండలంలోని డి.కొత్తపల్లె గ్రామానికి చెందిన 15 కుటుంబాల టీడీపీ మద్దతుదారులు ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకుడు రాంనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో భూమా కిశోర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వీరం రెడ్డి రాంభూపాల్‌రెడ్డి, రేనాటి చిన్నదస్తగిరిరెడ్డి, పోరుమామిళ్ళ నడిపి ఓబులేసు, బాలిరెడ్డిగారి నాగేంద్రారెడ్డి, ఏరాసు చిన్నరెడ్డి, సంగటి ధనుంజయరెడ్డి, పక్కిరు ఉసేన్‌వలి ఉన్నారు.

బొమ్మలసత్రం: నంద్యాల పట్టణంలోని 1వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ కుమారుడు రవి కుమార్ కుటుంబ సభ్యులు , మిత్రబృందం.. డాక్టర్ నౌమన్, మాజీకౌన్సిలర్ పెద్దమాతంగి కన్నమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో.. పెద్దమాతంగి శ్రీనివాసులు, మహేష్, గజపతి, రామసుబ్బయ్య, శంకర్, లక్ష్మయ్య, రాఘవ, రాజు, బొడెన్న, లక్ష్మీనారాయణ, రవి, బాబు, బ్రహ్మయ్య, సురేష్, నరేష్‌తో పాటు వంద మంది ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.

37వ వార్డు నుంచి..

పట్టణంలోని 37వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు జయప్రకాష్‌రెడ్డి, ఫారుక్ ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన జావీద్, ఇమ్రాన్, మస్తాన్, ఇలియాస్, చాంద్, నవాజ్, సర్దార్, నబిరసూల్, ఫరూక్‌తో పాటు 200 మంది ఎమ్మెల్యే శిల్పా రవి సమక్షంలో పార్టీలో చేరారు. అలాగే.. 21వ వార్డు హరిజనవాడ నుంచి మాజీ కౌన్సిలర్ అనిల్ అమృతరాజ్ , శ్రీను ఆధ్వర్యంలో 30 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. టీడీపీకి చెందిన మాదం విజయబాబు, మాదం శ్రీనివాసులు, మాదం విశ్వనాథ్, యూసుఫ్, దీపక్, తిరుమలయ్యతో పాటు 30 కుటుంబాలు పార్టీలో చేరాయి.

కాంగ్రెస్ నుంచి..

రుద్రవరం: మండల కేంద్రం రుద్రవరానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వర్గీయులు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. నాగిరెడ్డి, మల్లితో పాటు మరి కొందరు కాంగ్రెస్ వర్గీయులకు పుల్లాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి సమక్షంలో పార్టీలో చేశారు. గోపిరెడ్డి పుల్లారెడ్డి, సుదర్శన్‌రెడ్డి,సోమశేఖర్‌రెడ్డి ఉన్నారు.


పార్టీలో చేరిన 37వ వార్డు టీడీపీ నాయకులు


పార్టీలో చేరిన 21వ వార్డు టీడీపీ నాయకులు


మనోహర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన కాంగ్రెస్ వర్గీయులు

ప్రచారం..


అమ్మా.. శిల్పా రవిని గెలిపించాలి.. 29వ వార్డులో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న నాగిని రెడ్డి

బొమ్మలసత్రం: నంద్యాలను జిల్లాగా మార్చి, అభివృద్ధి చేసిన ఘనత వైఎస్సార్‌సీపీదేనని నాగిని రవిసింగారెడ్డి అన్నారు. పట్టణంలోని 29వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, వార్డు ఇన్‌చార్జ్ జలీల్‌బాషా, నాయకులు మహబూబ్‌బాషాతో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే గా శిల్పా రవిని గెలిపించాలని కోరారు. చాంద్‌బాషా, హుసేన్‌బాషా, జాకీర్, షఫీ, మల్లి, హరి, బాదుల్లా, రూర్ వలి, అల్లాబకాష్, హుస్సేన్‌వలి, ఇక్బాల్, చిన్ను, ఉస్మాన్, అప్పన్న, సద్దాం, రషీద్, అనీఫ్, కరీముల్లా, రియాజ్, శ్రీనివాసులు, రంగా రావు, ప్రసాద్, అయ్యన్న, నజీర్ పాల్గొన్నారు.

పట్టణంలోని 22వ వార్డులో కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగిని రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె ఇంటింటికీ తిరిగి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. నాయకులు కీర్తి, శిఖా, రిధీమ, చంద్రశేఖర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, అడ్వకేట్ మాధవరెడ్డి, మల్లికార్జున రెడ్డి, శంకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సతీష్ కుమార్‌రెడ్డి, చలమయ్య, రవీంద్రనాధ శ్రీదేవి, శ్రీనివాసులు, ఉపేంద్ర రెడ్డి, అల్లూరయ్య పాల్గొన్నారు.


అవ్వా.. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలి.. రూపనగుడిలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న సిద్దార్థరెడ్డి

ఉయ్యాలవాడ : ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బ్రిజేంద్రారెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మనందరెడ్డిని మరోసారి గెలిపించాలని ఆ పార్టీ నాయకుడు సిద్దార్థరెడ్డి, సర్పంచ్ దేశం సోమశేఖర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండలంలోని రూపనగుడి, మాయలూరు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వ హించారు. పోచా రాధాకృష్ణారెడ్డి, దేశం మన్మోహన్‌రెడ్డి, కర్నాటి చంద్రహాస్‌రెడ్డి, సర్పంచ్‌లు జనపాల సాయిరెడ్డి, మేకల ఓబులేస్, చెన్నూరు భాస్కర్‌రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గజ్జెల కృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.


గోవిందపల్లెలో ప్రచారం చేస్తున్నఅవంతికారెడ్డి


కాదరబాదరలో ప్రచారం చేస్తున్న సారికారెడ్డి

శిరివెళ్ల: ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎంపీ పోచా బ్రహ్మనందారెడ్డి, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రానాద్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని గంగుల అవంతికారెడ్డి , గంగుల సారికా రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం గోవిందపల్లెలో గంగుల అవంతికారెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి, సర్పంచు మరియమ్మ, ఉప సర్పంచు శేషారెడ్డి, ఎంపీటీసీలు గీతాలక్ష్మీ, స్వాతి, సొసైటీ చైర్మన్ నర్ల రాజశేఖర్‌రెడ్డి, మహేశ్వరెడ్డి, రాజశేఖరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, లింగారి పుల్లారెడ్డి,నాగేశ్వరెడ్డి,దిబ్బశరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే.. కాదరబాదర, గుండంపాడులో గంగుల సారికారెడ్డి ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బి.అబ్దుల్ సలాం , జెడ్పీటీసీ మాజీ నజీర్, జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్‌బేగం, ఎంపీపీ నాయక్ వసీం, సర్పంచు సాలమ్మ, ఉప సర్పంచు ఇంతియాజ్, బండి చెన్నయ్య, పెద్దరాజులు, లక్ష్మయ్య, రామాంజనేయరెడ్డి, శివశంకర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, దస్తగిరిరెడ్డి, ప్రకాశం, రవికుమార్ పాల్గొన్నారు.


యాక్లూరులో ప్రచారం చేస్తున్న శిల్పా రెడ్డి

గోస్పాడు: ఈనెల 13వ తేదీన జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మనందరెడ్డిని అత్యధిక మెజార్టీతో మరోసారి గెలిపించాలని శిల్పా రెడ్డి కోరారు. మండలంలోని యాక్లూరు గ్రామంలో ఆదివారం ధరణిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. నాయకులు బొక్కెం రామచంద్రారెడ్డి, బిపి. రామచంద్రారెడ్డి , గోకారి, మక్బూల్ హుసేని, పోల్ రెడ్డి ,మేరుగ రామచంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి ,జ్యోతి, భారతి, సుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి, కైప శివరాం రెడ్డి, వెంకట్రామిరెడ్డి, మూలేశ్వర్ రెడ్డి, కళ్యాణి, వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.